# రామతత్త్వము



రచయిత

భాషాప్రవీణ చావలి ఆంజనేయమూర్తి

రామతత్త్వము



రచయిత
మామగారు, అత్తగారైన
కొచ్చర్లకోట సూర్యభాస్కరరావు,
లక్ష్మీ సత్యానంద ప్రభావతి
దంపతులు



భగవద్గీతా ప్రచారకులు
రచయిత కుటుంబ మిత్రులు
తిరుమాని శ్రీకృష్ణభగవాన్,
నాగమణి దంపతులు



రామనామ జప ప్రపంచీకరణఉద్యమ
నిర్వాహకులు శ్రీరామసేవకులు
కె. ఆర్. రాజేశ్వరరావు,
శాంతకుమారి దంపతులు

శ్రీ

# రామతత్త్వము



"భాషా ప్రవీణ"

చావలి సీతారామాంజనేయ మూర్తి M.A.,

# రామతత్త్వము

అన్ని హక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ : **డిసెంబరు 2009**
**(09-12-2009)**

కాపీలు : **500**

వెల : **రూ. 40/-**

**ప్రతులకు**

**సిహెచ్.ఎస్.ఆర్. ఆంజనేయమూర్తి**
2వ అంతస్తు 1 సూర్య ఎన్‌క్లేవ్
రామాలయం ఎదుట
విశాలాక్షి నగర్
విశాఖపట్నం - 530 043
సెల్ : 94411 70455, 0891-2795930

ముద్రణ :

# అంకితం

విశాఖపట్నం, విశాలాక్షినగర్‌లోని కోదండ రామాలయ నిర్వహణలో పాలుపంచుకొని అనేక సంవత్సరాలు రామసేవ చేసి తరించిన భక్తులు, మా మామ గారు, రిటైర్డ్ ఎం.ఆర్.వో. **శ్రీ కొచ్చర్లకోట సూర్యభాస్కరరావు**గారికి 75వ జన్మదిన సందర్భంగా సభక్తికముగా సమర్పితము.



కర్త :
**సి.హెచ్.ఎస్.ఆర్. ఆంజనేయమూర్తి**



స్వీకర్త :
**కె.ఎస్. భాస్కరరావు**

కల్ల యసూయలన్న నుడికారమెరుంగని సత్తెకాలపున్
పిల్ల, శ్రమించు, పిల్లలను ప్రేమదలిర్పగ జూచు, బంగరుం
తల్లియ 'రాధ'– అట్టి సుతఁ దానము చేసిన యట్టి మీకు, పూ
మల్లెగ 'రామతత్త్వము' సమర్పణ చేయుచు నుంటి భక్తితో.

ప్రత్యూష వేళ నిద్రను లేచి నిత్యము పూజాదికములను పూర్తిచేయు
ఉన్నంతలో తృప్తినొందు, ఆశలులేని సాత్త్విక జీవన సరళిమీది
రామచంద్రుని మది రంజిల్ల సేవించి ధన్యమై జన్మ సార్థకము జెందె
రంగరావు, మరియు రమణయు జగదీశు, పుత్రులన్ గని నుతి పొందినావు
రాధ, విజయలు పుత్రికల్, రమ్యసుగుణ
పాత్రులిల, పౌత్రులన్ పొంది పరగినట్టి
అవని కొచ్చెర్లకోట సుధాబ్ధి చంద్ర!
సూర్య భాస్కర! శాంతిని సుఖము గనుమ.

పరమాత్ముండవు, నీకథాసుధను సంభావింపనే నెంత? బం
ధుర భక్తృర్థత- రాక్షసాంతక! మహాధుర్యుండవౌ రామ! భా
స్కర రూపంబున నున్ననీ కొసగ సంకల్పంబు గావించితిన్
కరుణా సింధుడవీవు, మమ్ము దయతో కాపాడుమా! రాఘవా!

కలయో వైష్ణవ మాయయో, నెరుగ నిక్కావ్యంబు నీ సత్కృపన్
కలమున్ బట్టి రచించినాడ ప్రభువా! కారుణ్య పాథోనిధీ!
తలపుల్ నీయవి పల్కునాది వసుధన్ ధన్యంబయెన్ జన్మ, చా
వలి వంశోద్భవుడాంజనేయుడను దేవా! బ్రోచి రక్షింపుమా!

– రచయిత

## విషయ సూచిక


1. శ్రీరామాయణ ప్రశస్తి ................................................ 1-6
2. దశరథ రాముడు................................................. 7-16
3. పావన రాముడు ................................................. 17-26
4. జానకీ రాముడు.................................................. 27-36
5. శ్రీరఘురాముడు ................................................. 37-46
6. జగదభిరాముడు.................................................. 47-56
7. కోదండరాముడు ................................................. 57-66
8. వనవాసరాముడు................................................. 67-76
9. ధార్మికరాముడు ................................................. 77-86

# శ్రీరామాయణ ప్రశస్తి

శ్లో॥ కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్
ఆరుహ్య కవితా శాఖామ్ వందే వాల్మీకి కోకిలమ్

వాల్మీకి మహర్షి అనే కోయిల కవిత్వమనే చెట్టుకొమ్మనెక్కి "రామ రామ" అనే మధురాక్షరాలు కూయుచుండెనని భావం. వాల్మీకి మనకిచ్చిన ఆది కావ్యము రామాయణము పవిత్ర గ్రంథము. ధర్మ మార్గ సూచకము. వేదోపనిషత్తుల సారం, మర్యాదా పురుషోత్తముడైన రామ చంద్రుని దివ్య లీలలు ఇందు వర్ణించబడినవి. మాయామానుష విగ్రహుడు రాముడైతే, లీలామానుష విగ్రహుడు కృష్ణుడు. రామునిలా మనము ప్రవర్తించాలి అనేది రామాయణ సారాంశం. (రామవత్ వర్తితవ్యం)

రామాయణం అంటే రామస్య అయనం. రాముని యొక్క చరిత్ర (కథ) అని అర్థం. దీనినే సీతాయాశ్చరితమని, పౌలస్త్యవధ అని కూడా పేర్కొన వచ్చునని వాల్మీకి తెలిపెను. అయన శబ్దానికి మార్గము, గమనము అని కూడా అర్థాలు ఉన్నాయి. ఆ అర్థంలో రామాయణం అంటే రాముని మార్గం అంటే రామతత్వాన్ని తెలియజేసేది అని కూడా అర్థం చెప్పకోవచ్చు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు, 16ఏళ్ళకే విశ్వామిత్రునితో పయనం, రాక్షసవధ, అహల్యా శాప విమోచనం, సీతా కళ్యాణం, వనవాసం, సీతాపహరణం, రావణుని వధ ఇలా తన జీవితంలో  అనేక కష్టాలు పడ్డాడు రామచంద్రుడు. అయినా సత్య ధర్మాలను వదలని రాముని జీవన గమనం మనందరికి ఆదర్శప్రాయం.

"రమ్" ధాతువునకు 'రమించుట', 'ఆనందపడుట' అని కూడా అర్థాలు ఉన్నాయి. ఈ అర్థంలో రామాయణమంటే సంసార జీవితంలో కొట్టుమిట్టాడే మానవులకు ఆనందాన్ని కలిగించేదని అర్థం. రామాయాఃఅయనం అనే అర్థంలో రామ అంటే సీతాదేవి. కష్ట సుఖాల్లో భర్తను అనుసరించిన సీతాదేవి చరిత్ర అని కూడా అర్థం చెప్పకోవచ్చు.

శ్లో॥ యావత్ స్థాస్యంతి గిరయః సరితశ్చమహీతలే ।
తావత్ రామాయణ కథా లోకేషు ప్రచరిష్యతి ॥

వాల్మీకి మహర్షితో బ్రహ్మ అన్న శ్లోకం. ఈ భూమి మీద కొండలు, నదులు, ఉన్నంత కాలం రామాయణం నిలిచి వుంటుందని భావం. అయితే ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు దీని గురించి వివరిస్తూ కొండలంటే పురుషులని, నదులంటే స్త్రీలని, కాబట్టి స్త్రీ, పురుషులందరూ రామ కథ చూచి మీ బ్రతుకులు సరిదిద్దుకోండి అనే సందేశం అందులో ఉన్నదని వ్యాఖ్యానించారు.

స్కందపురాణంలో రామాయణాన్ని గురించి ఇలా వుంది.

శ్లో॥ రామాయణ మహాకావ్యం సర్వవేదార్థ సమ్మితమ్।
సర్వపాప ప్రశమనం దుష్టగ్రహ నివారణమ్ ॥

వేద సారమైన రామాయణము పాపములను నశింపచేయును. దుష్టగ్రహ బాధలను తొలగించును. అంతే కాదు ధర్మార్థ కామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాల సాధనకు రామాయణం వినాలంటారు సూత మహర్షి.

శ్లో॥ ఘోరే కలియుగే ప్రాప్తే రామాయణ పరాయణాః ।
సమస్త పాప నిర్ముక్తాః యాస్యంతి పరమం పదమ్॥

కలియుగమున జన్మించిన మానవులు ఎన్నో సమస్యలతో సతమతమౌతుంటారు. అట్టివారు రామకథ వింటే పాపవిముక్తులై కైవల్యము పొందగలరు.

శ్లో॥ నాస్తి గంగాసమం తీర్థం, నాస్తిమాతృసమో గురుః ।
నాస్తి విష్ణుసమం దేవో నాస్తి రామాయణాత్ పరమ్॥

(గంగవలె పవిత్రమైన తీర్థం, తల్లితో సమానమగు గురువు, విష్ణువుతో సమానమగు దైవము, రామాయణము వంటి పవిత్ర గ్రంథం లేదు)

శ్లో॥ *నాస్తి వేద సమం శాస్త్రం, నాస్తి శాంతి సమం సుఖమ్ ।*
*నాస్తి సూర్యసమం జ్యోతిః నాస్తి రామాయణాత్ పరమ్॥*

(వేదము వంటి శాస్త్రము, శాంతిని మించిన సుఖము, సూర్య కిరణములతో సమానమగు కాంతి, రామాయణమునకు సాటిరాగల కావ్యము లేదు.)

శ్లో॥ *నాస్తి క్షమాసమం సారం, నాస్తి కీర్తి సమం ధనం ।*
*నాస్తి జ్ఞాన సమోలాభో, నాస్తి రామాయణాత్ పరమ్॥*

(సహనమును మించిన బలములేదు. కీర్తిని మించిన ధనము లేదు. జ్ఞానమును మించిన లాభము లేదు. రామాయణమును మించిన కావ్యము లేదు)

తపస్స్వాధ్యాయనిరతుడగు నారదుని వాల్మీకి ప్రశ్నించటంతో రామాయణ కథ ప్రారంభమౌతుంది. ప్రశ్న ఇది.

శ్లో॥ కో న్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్ ।
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః ॥
చారిత్రేణ చ కో యుక్తః సర్వభూతేషు కో హితః॥
విద్వాన్ కః కస్సమర్థశ్చ కశ్చైకప్రియదర్శనః ॥
ఆత్మవాన్ కో జితక్రోధో ద్యుతిమాన్ కో నసూయకః ।
కస్య బిభ్యతి దేవాశ్చ జాతరోషస్య సంయుగే ॥

ఈ శ్లోకాల్లో చెప్పిన 16 లక్షణాలు కలవారెవరైనా ఉంటే చెప్పమని వాల్మీకి ప్రశ్న. అవి 1. గుణవంతుడు 2. వీర్యవంతుడు (పరాక్రమవంతుడు)

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1207](http://kinige.com/kbook.php?id=1207)**

* * *